ముగిసిన 'ఖేలో భద్రాద్రి' క్రీడా పోటీలు

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 17: నిత్యం విధి నిర్వహణలో ఉంటున్న ఉద్యోగుల్లో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపడమే లక్ష్యంగా జిల్లా యువజన క్రీడల శాఖ, టీఎన్‌జీవోస్ సంయుక్త ఆధ్వర్యంలో ఖేలో భద్రాద్రి పేరుతో క్రీడా పోటీలు నిర్వహించినట్లు టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అమరనేని రామారావు, కంచర్ల భార్గవ చైతన్య తెలిపారు. కొత్తగూడెం ప్రకాశం మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలు శనివారం ముగిసినట్లు చెప్పారు. కాగా, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. మహిళా బ్యాడ్మింటన్ క్రీడల్లో విజేతలుగా నిలిచిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ స్పందన, డీఈవో కే.శిరీషలను అభినందించారు. అధికారులు, టీఎన్‌జీవోస్ బాధ్యులు సీతారాం, వీరబాబు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి స్టోర్స్ జీఎం పర్యటన

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 17: సింగరేణి మణుగూరు ఏరియాలో జీఎం (స్టోర్స్) మాచారయ్య శనివారం పర్యటించారు. ఆయనను ఏరియా జీఎం దుర్గం రామచందర్ తన కార్యాలయంలో సన్మానించారు. అధికారులు వీసం కృష్ణయ్య, డి.వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, దీక్షితులు, రమేష్, శ్రీనివాసమూర్తి, వేణుమాధవ్, అనురాధ, శ్రీనివాసరావు, షబ్బీరుద్దీన్, సురేష్ పాల్గొన్నారు.

సమక్క, సారలమ్మను సందర్శించిన జీఎం

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 17: మండలంలోని సంజయ్‌నగర్‌లోని నంది మేడారం సమక్క – సారలమ్మల ఆలయాన్ని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్వహించనున్న నంది మేడారం జాతరకు సింగరేణి సంస్థ ద్వారా విద్యుత్ లైట్లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని జీఎంను కోరారు. సింగరేణి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

'ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్'

బంజారాల ఆధ్యాత్మిక గురువు.. సంత్ సేవాలాల్ మహరాజ్ అని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. గిరిజన ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పట్టణంలోని జేకే కాలనీ శనివారం నిర్వహించిన కార్యాక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేశారు. గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు.

పీఎన్‌పురంలో ముగిసిన వన జాతర

జూలూరుపాడు, ఫిబ్రవరి 17: మండలంలోని పడమటనర్సాపురంలో నాలుగు రోజులపాటు వైభవంగా జరిగిన సమ్మక్క – సారలమ్మ జాతర ముగిసింది. శనివారం ఆదివాసీ గిరిజన పూజారులు సంప్రదాయబద్ధంగా తల్లీ కూతుళ్లను తిరిగి వనానికి సాగనంపారు. మేడారంలో జరిగే వనదేవతల జాతరకు వడిబియ్యాన్ని తీసుకెళ్లి సమర్పించనున్నట్లు పూజారులు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

'ఇంటర్ విద్య.. భవిష్యత్తుకు మలుపు'

వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఇంటర్ విద్య అధికారి

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 17: ఇంటర్మీడియట్ విద్య భవిష్యత్‌కు మలుపులాంటి జిల్లా ఇంటర్‌మీడియట్ అధికారి సులోచనారాణి పేర్కొన్నారు. ఇందులో శ్రద్ధ చూపిస్తే ఉన్నత చదువుల్లో కూడా ఉత్తీర్ణులై ఉన్నత విజయ శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. మండలంలోని సోములగూడెంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో శనివారం జరిగిన కళాశాల వార్షికోత్సవంలో ఆమె మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు సంపత్‌కుమార్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో నేతలకు కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా, జూలూరుపాడులో కేక్ కట్ చేస్తున్న నేతలు, పాల్వంచలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంక్షేమ సారథి కేసీఆర్..

- తెలంగాణ స్వాప్నికుడు, సాధకుడు.. మన బీఆర్ఎస్ అధినేత
- నిండునూరేళ్లు ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలి
- కేసీఆర్ జన్మదిన వేడుకల్లో వక్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు
- వాడవాడలా సంబురాలు.. కేక్ కటింగ్‌లు, అన్నదానాలు..
- తెలంగాణ జాతిపితకు జేజేలు పలికిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా కొత్తగూడెంలో కేక్ కట్ చేస్తున్న ఆ పార్టీ నేత కోనేరు చిన్ని, నేతలు

బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ జాతిపిత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కేకులు కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ పెద్దఎత్తున పటాకులు కాల్చారు. బీఆర్ఎస్ నాయకులు పలుచోట్ల మొక్కలు నాటారు. కొత్తగూడెం రైల్వేస్టేషన్‌లో 50కిలోల కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం చేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటామన్నారు. పాత పాల్వంచలోని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నివాసంలో కేక్ కటింగ్ అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్‌దేనని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. **–నమస్తే తెలంగాణ నెట్‌వర్క్**

భద్రాచలంలో మొక్కలు నాటుతున్న నేతలు

చర్లలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెంలో..

టేకులపల్లిలో..

మణుగూరులో..

అశ్వాపురంలో..


గుండాలలో పండ్లు పంపిణీ చేస్తున్న నేతలు

కరకగూడెంలో..

భద్రాచలంలో రొట్టెలు పంపిణీ చేస్తున్న నేతలు

సారపాకలో..

అశ్వారావుపేటలో అన్నదానం చేస్తున్న నేతలు

అశ్వారావుపేటలో మొక్కలు నాటుతున్న శ్రేణులు

కొత్తగూడెం అర్బన్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అన్నపురెడ్డిపల్లిలో కేసీఆర్ ఫ్లెక్సీకి అభిషేకం చేస్తున్న శ్రేణులు

అశ్వారావుపేట: తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న మెచ్చా

అశ్వారావుపేట టౌన్‌లో కేక్ కట్ చేస్తున్న పార్టీ ప్రజాప్రతినిధులు

చండ్రుగొండలో కేక్ తినిపించుకుంటున్న పార్టీ నాయకులు

ములకలపల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంక్షిప్తంగా

జిల్లా రవాణా శాఖ అధికారి బదిలీ

చుంచుపల్లి, ఫిబ్రవరి 17: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ అధికారి పెరంబదూర్ వేణు సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారిగా బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆ శాఖ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా జగిత్యాల నుంచి ఎంవీఐ వెంకటరమణ భద్రాద్రి జిల్లాకు ఎంవీఐగా బదిలీపై వచ్చారు.

మున్సిపల్ కమిషనర్‌గా స్వామి కొనసాగింపు

పాల్వంచ, ఫిబ్రవరి 17: పాల్వంచ మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం తాజాగా ఆ ఉత్తర్వులను రద్దు చేసింది. పాల్వంచ కమిషనర్‌గా స్వామినే కొనసాగిస్తూ మరో ఉత్తర్వు జారీచేసింది. వరంగల్ కార్పొరేషన్‌కు డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ అయిన ఆయన.. ఇప్పుడు యథాస్థానంలో విధులు నిర్వహించనున్నారు. శనివారం ఆయన మళ్లీ తన విధుల్లో చేరారు.

కరకగూడెం ఎస్సైగా రాజేందర్

కరకగూడెం, ఫిబ్రవరి 17: కరకగూడెం ఎస్సై రాజేందర్ శనివారం విధుల్లో చేరారు. ఆయనకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ముల్కనపల్లి వ్యక్తులపై బైండోవర్

పర్ణశాల, ఫిబ్రవరి 17: మండలంలోని ముల్కనపల్లి గ్రామానికి చెందిన ముగ్గురిని బైండోవర్ చేసినట్లు దుమ్ముగూడెం ఎస్సై కేశవ్ తెలిపారు. ముల్కనపల్లినికి చెందిన కాకా వీరస్వామి, కాకా సత్తిబాబు, తుర్రం సురేశ్‌ను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దుమ్ముగూడెం తహసీల్దార్ చంద్రశేఖర్ ఎదుట శనివారం బైండోవర్ చేసినట్లు తెలిపారు. వీరు గతంలో అడవిలో జంతువుల కోసం విద్యుత్ తీగలు అమర్చిన చరిత్ర కలిగి ఉన్నారని అన్నారు. ఇకముందు ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చినట్లు పోలీసుల దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బొగ్గు రవాణాలో రికార్డులు: ఏరియా జీఎం

రామవరం, ఫిబ్రవరి 17: బొగ్గు రవాణాలో రికార్డుల పరంపరను సింగరేణి కొత్తగూడెం ఏరియా కొనసాగిస్తోందని ఏరియా జీఎం శాలెం రాజు అన్నారు. ఈ నెల 15వ తేదీ నాటికి ఏరియాలో రైలుమార్గం ద్వారా 2,710 రేకుల బొగ్గు రవాణా చేశామని అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రవాణా చేసిన త2,702 రేకుల బొగ్గును ఈ ఏడాది 45 రోజుల ముందుగానే అధిగమించామని వివరించారు.

3న పల్స్‌పోలియో

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 17: మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియోపై వినాయకపురం, గుమ్మడవల్లి పీహెచ్‌సీ పరిధిలోని వైద్యసిబ్బందికి పీహెచ్‌సీ వైద్యులు రాందాసునాయక్, గుమ్మడవల్లి పీహెచ్‌సీ వైద్యురాలు మధులిక శనివారం అవగాహన కల్పించారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 17: మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులను శనివారం ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, జడ్పీటీసీ సభ్యుడు కొమరం హనుమంతరావు ప్రారంభించారు. ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

చుంచుపల్లి, ఫిబ్రవరి 17: మండలంలోని బదావత్‌తండా ఎన్‌కేనగర్ పంచాయతీలో సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ బదావత్ శాంతి శనివారం శంకుస్థాపన చేశారు. ఎస్‌ఎఫ్‌సీ గ్రాంట్ నుంచి మంజూరైన రూ.4 లక్షల నిధులతో చేపట్టిన పనులను ఆమె ప్రారంభించారు.

సింగరేణి సీఎంవోఏఐ అధ్యక్షుడికి వినతి

చుంచుపల్లి, ఫిబ్రవరి 17: సింగరేణి సీఎంవోఏఐ ప్రెసిడెంట్ లక్ష్మీపతి గౌడ్‌కు మణుగూరు ఏరియా సర్వే అధికారులు, సర్వేయర్లు శనివారం వినతిపత్రం అందించారు. ఈఐ ప్రమోషన్ సర్క్యూలర్‌లోని త్రీ బీ, త్రీ సీలను తొలగించాలని, 2016 ఈఐ బ్యాంచ్ సిబ్బందికి బేసిక్స్ ఫిక్సేషన్ ఏటా పెంచాలని, డీపీసీ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, ఫిబ్రవరి 17: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో శనివారం అంతరాలయంలోని మూలవరులకు అర్చకులు స్వర్ణ తులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, తదితర పూజలు భక్తి, శ్రద్ధలతో జరిపారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి అర్చకులు కల్యాణం నిర్వహించారు.

క్యాలెండర్లు, డైరీ ఆవిష్కరణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్/ కొత్తగూడెం సింగరేణి/ పాల్వంచ, ఫిబ్రవరి 17: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) 2024 క్యాలెండర్‌ను ఎస్పీ రోహిత్‌రాజు శనివారం ఆవిష్కరించారు. తన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయ క్యాలెండర్..: సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ వర్క్‌షాప్‌లో శ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి క్యాలెండర్‌ను వర్క్‌షాప్ జీఎం దామోదర్‌రావు శనివారం ఆవిష్కరించారు.

సీఆర్‌పీల సంఘం డైరీ..: తెలంగాణ స్టేట్ సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న క్లస్టర్ రీసోర్స్‌పర్సన్ 2024 డైరీని డీఈవో వెంకటేశ్వరచారి శనివారం ఆవిష్కరించారు.

ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 17: ప్రమాదవశాత్తూ ఆటో బోల్తా పడడంతో డ్రైవర్ మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకున్నది. కొత్తగూడెం నుంచి పాతచింతకుంట వైపు వెళ్తున్న ఆటోడ్రైవర్ కుర్సా రవికుమార్ (32) ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో రవికుమార్‌పై ఆటో పడిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో లక్ష్మీదేవిపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

విద్యుత్ తీగలు, ఉచ్చులు స్వాధీనం

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 17: మణుగూరు సబ్ డివిజన్‌లోని అటవీ ప్రాంత ఆదివాసీ గ్రామాల్లో అటవీ శాఖ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. వన్య ప్రాణులను వేటాడేందుకు ఉపయోగిస్తున్న విద్యుత్ తీగలు, బాణాలు, విల్లులు, ఉచ్చులను స్వాధీనపర్చుకున్నారు. అడవి జంతువులను వేటాడిన వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయని, తీవ్రమైన శిక్షలు పడతాయని హెచ్చరించారు. ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్, మణుగూరు రేంజర్ ద్వాలియా, ఈబయ్యారం ఎఫ్‌ఆర్‌వో తేజస్విని, అశ్వాపురం రేంజర్ రమేష్, సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, వెంకటలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'నర్సరీల సంరక్షణలో నిర్లక్ష్యం వీడాలి'

టేకులపల్లి, ఫిబ్రవరి 17: నర్సరీల సంరక్షణలో నిర్లక్ష్యం వీడాలని ఎంపీడీవో రవీందర్రావు సూచించారు. మండలంలోని టేకులపల్లి, ప్రేగళ్లపాడు, రాంపురం, కొత్తతండా, ముత్యాలంపాడు క్రాస్ రోడ్, సులానగర్ పంచాయతీల్లో నర్సరీలను శనివారం ఆయన పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. మొక్కలకు ప్రతిరోజూ నీరు పెట్టాలని సూచించారు.

శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పురోహితుడు ప్రసాదాచార్యులు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు.

'ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి'

టేకులపల్లి, ఫిబ్రవరి 17: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని, ఇష్టపడి చదివి వాటిని సాధించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్పన సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా..

- అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలను పట్టుకుంటాం..
- బూర్గంపహాడ్‌లో చెక్‌పోస్టు పరిశీలనలో ఆర్డీవో మంగీలాల్

బూర్గంపహాడ్ మండలంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఆర్డీవో

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 17: ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ తెలిపారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకుంటామని అన్నారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు గాను కలెక్టర్ ఆదేశాల మేరకు బూర్గంపహాడ్ రెవెన్యూ అధికారులు మండలంలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. మోరంపల్లిబంజర చెక్‌పోస్టును శనివారం ఆర్డీవో తనిఖీ చేసి మాట్లాడారు. ఈ చెక్‌పోస్టు వద్ద పోలీసు, రెవెన్యూ సిబ్బందిని నియమించామని, నిత్యం నిఘా ఏర్పాటు చేసి ఉంచుతామని అన్నారు. బూర్గంపహాడ్ తహసీల్దార్ ముజాహిద్, ఎస్సై సుమన్, డీటీ రాంనరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు: ఆర్ఐ

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 17: ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ ఆదినారాయణ అన్నారు. ఇసుక రవాణాను అడ్డుకునేందుకు లక్ష్మీనగరం, తూరుబాక ప్రాంతాల్లో చెక్‌పోస్టులు సైతం ఏర్పాటు చేసి నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఇసుక రవాణా జరగకుండా మండలంలోని లక్ష్మీనగరం ఎస్‌బీఐ నుంచి గోదావరికి వెళ్లే రహదారిలో తన సిబ్బందితో కలిసి వెళ్లి ట్రెంచ్ కొట్టించారు.

మణుగూరులో మరో రెండు చెక్‌పోస్టులు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 17: ఇసుక, మట్టి, గ్రావెల్ అక్రమ రవాణాను నిరోధించేందుకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, రామనుజవరం ప్రధాన రహదారి వద్ద చెక్‌పోస్టులను రెవెన్యూ అధికారులు శనివారం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఓ ఇసుక ట్రాక్టర్‌ను ఆర్ఐ లీలావతి సీజ్ చేశారు.

ఇసుక అక్రమ ర్యాంపుల పరిశీలన

సారపాక, ఫిబ్రవరి 17: బూర్గంపహాడ్ మండలంలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, సారపాక, తాళ్లగొమ్మూరు, మోతే పట్టీనగర్‌లో అక్రమ ఇసుక ర్యాంపునులను తహసీల్దార్ ముజాహిద్, ఆర్ఐలు ముత్తయ్య, నర్సింహారావు శనివారం పరిశీలించారు. ఈ ఇసుకను రవాణా చేయకుండా గట్టి నిఘా ఉంచాలని, ట్రెంచ్ కొట్టించాలని సిబ్బందిని ఆదేశించారు.

ఎదురుకాల్పులు

ఛత్తీస్‌గఢ్‌లో తప్పించుకున్న మావోయిస్టులు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 17: మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురు కాల్పులు జరిగిన ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా–దంతెవాడ జిల్లా సరిహద్దులోని గంపూర్–దోడితుమనార్ ప్రాంతాల్లో మావోయిస్టులు డీవీసీఎం జగదీశ్ ఆధ్వర్యంలో సమావేశమైనట్లు పోలీస్ అధికారులకు సమాచారం అందింది. దీంతో డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్ భద్రతా దళాలు సంయుక్త ఆధ్వర్యంలో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో భద్రతా దళాలను గమనించిన మావోయిస్టులు వారిపైకి కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాల్పులకు దిగారు. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు అక్కడి నుంచి పారిపోయారు. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని గాలింపు చర్యలు చేపట్టారు. మావోయిస్టులకు సంబంధించిన పేలుడు పదార్థాలు, ఆయుధ, వస్తు సామగ్రి లభించాయి. ఘటనా స్థలంలో రక్తపు మడుగుల ఆధారంగా మావోయిస్టులు గాయపడినట్లు పోలీసులు భావిస్తున్నారు.

'ఆంగ్లభాష నైపుణ్యాల అభివృద్ధికి కృషి అభినందనీయం'

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 17: జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆంగ్లభాష నైపుణ్యాల అభివృద్ధికి ఇంగ్లిస్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) చేస్తున్న కృషి అభినందనీయమైనదని డీఈవో వెంకటేశ్వరచారి అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహిస్తున్న స్పెల్ బీ, డ్రామా పోటీల ప్రోగ్రాంను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్టా బాధ్యులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కలప అక్రమంగా రవాణా చేస్తే చర్యలు: సీజీ డీఆర్‌వో

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 17: అడవుల్లోని కలపను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని సీజీ డీఆర్‌వో ప్రసాదరావు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గంగిలేరు గిరిజనులను హెచ్చరించారు. తెలంగాణ టాస్క్‌ఫోర్స్, ఎఫ్‌బీవోలతో కలిసి గంగిలేరు గ్రామస్తులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. దుమ్ముగూడెం మండలం మీదుగా కలప అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఆ ప్రాంత అధికారులు తమ దృష్టికి తెచ్చారని అన్నారు. ఈ విషయంలో అసలు సూత్రధారుల కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. అధికారి ప్రసాదరావు, కోటేశ్వరరావు, వీర్రాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

190 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

దమ్మపేట, ఫిబ్రవరి 17: అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని సీసీఎస్ పోలీసులు పట్టుకుని దమ్మపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీఐ సత్యనారాయణ కథనం ప్రకారం.. ఖమ్మం నుంచి యానంకు లారీలో 190 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం రవాణా అవుతున్నాయన్న సమాచారంతో సీసీఎస్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు ప్రవీణ్, రాజ్‌కుమార్ అప్రమత్తమయ్యారు. మండలంలోని ముష్టిబండ శివారులో దాబా వద్ద ఆపి ఉన్న లారీని పట్టుకుని దమ్మపేట పోలీసులకు అప్పగించారు. లారీ డ్రైవర్ రామాస్వామిని అదుపులోకి తీసుకున్నారు. బియ్యం, లారీలు ఎల్‌బీనగర్‌కు చెందిన కృష్ణవిగా తెలిసినట్లు సీఐ తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

PLOT FOR SALE
★Sunrise Infra హైదరాబాద్–విజయవాడ హైవే సూర్యాపేట DTCP & Rera అప్రూవ్డ్ ప్లాట్లు @ 6,500/- to 8,500/-. 80% బ్యాంక్ లోన్. Ph: 9912005950.
NT-138

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616